### తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# బాల సాహిత్య రచనల పోటీ - 2017

2017 మే 26, 27, 28 తేదీల నాటికి తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం - TANA) ఆవిర్భవించి 40 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ ఉత్సవాలు 21వ తానా మహాసభలుగా సెయింట్ లుయీస్‌లో జరగబోతున్నాయి. ఈ సందర్భంగా తానా వివిధ సాహిత్య కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా పిల్లలు చదువుకునే పుస్తకాలను రాసే రచయితలను ప్రోత్సహించడం కోసం **బాల సాహిత్య రచనల పోటీ - 2017**ని మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో కలిసి నిర్వహిస్తోంది.

**లక్ష రూపాయలు బహుమతిగా గల ఈ పోటీలు కింద వివరించిన పద్ధతిలో జరుగుతాయి.**

**అంశం:** ఆధునిక సాహస, హాస్య, కాల్పనిక విజ్ఞాన (modern day adventure, humour and science fiction) నవల లేదా కథాగుచ్ఛం, సచిత్ర నవలలు లేదా కామిక్ స్ట్రిప్/ గ్రాఫిక్ నవలలు కూడా పోటీకి పంపించవచ్చు.

**ఉద్దేశం:** పిల్లల్లో పఠనాసక్తిని, పుస్తకాలు చదవటాన్ని, పుస్తకాల పట్ల ఇష్టాన్ని పెంపొందించడం.

ఈ పోటీని రెండు విభాగాలలో నిర్వహిస్తున్నాం. 1) పది సంవత్సరాల లోపు పిల్లల కోసం రాసినవి, 2) పది సంవత్సరాలు పైబడిన పిల్లల కోసం రాసినవి.

**బహుమతులు:** ఒక్కొక్క విభాగంలో పదివేల రూపాయల చొప్పున అయిదు బహుమతులు, రెండు విభాగాలలో కలిపి మొత్తం 10 బహుమతులు. బహుమతుల మొత్తం విలువ లక్ష రూపాయలు.

## నియమ నిబంధనలు

1. **2017 జనవరి 31, ఆలోపు అందేలా రచనలు పంపాలి.**
   యూనికోడ్/ అను ఫాంట్‌లలో టైపు చేసిన ప్రతులను పంపించాలనుకున్న వాళ్లు **info@manchipustakam.in**కి పంపించాలి. రాతప్రతి పంపించినప్పుడు పోస్టల్ ఆలస్యానికి, చేరకపోవటానికి బాధ్యత మాదికాదు.
2. ఈ రచన తమ స్వతంత్ర రచన అని, దేనికీ అనుసరణ, అనువాదం కాదని, ప్రచురణ/ పరిశీలనార్థం ఎవరికీ పంపించి ఉండ లేదనీ, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదనీ పేర్కొంటూ హామీపత్రాన్ని తప్పనిసరిగా జతపరిచి పంపించాలి.
3. రచనలకు నిడివి పరిమితి లేదు. రచన పిల్లలను ఆకట్టుకొని, వారిచేత చదివించేదిగా ఉండాలి.
4. పోటీకి పంపించే ప్రతి మీద మీ పేరు ఎక్కడా ఉండకూడదు. కవరింగ్ లెటర్ మీద ఉంటే చాలు. పోటీకి వచ్చిన ప్రతులకు కోడ్ నంబరు ఇచ్చి ఎంపిక నిమిత్తం జడ్జీలకు అందజేస్తాం.
5. 2017 మార్చి 15 నాటికి విజేతలను ప్రకటిస్తాం.
6. బహుమతికి ఎంపిక అయిన రచనలను తానా - మంచి పుస్తకం కలిసి ప్రచురిస్తాయి. రచయితకు 12 ముద్రిత ప్రతులను అందచేస్తాం. బహుమతికి ఎంపిక అయిన రచనల ప్రచురణకు కాపీరైటు తానాకి ఉంటుంది. రచనలకు తగిన బొమ్మలు వేయించి, ప్రచురణకు అవసరమైనట్లుగా సవరించి ప్రచురించే బాధ్యత, అధికారం ప్రచురణకర్తలకు ఉంటుంది. సచిత్ర నవలలు, కామిక్ స్ట్రిప్/గ్రాఫిక్ నవలలు బహుమతికి ఎంపికైన పక్షంలో బొమ్మలకుగాను అదనపు పారితోషికం ఉంటుంది.
7. పోటీపై మరిన్ని వివరాలకు మంచి పుస్తకం వెబ్‌సైటు **www.manchipustakam.in** చూడండి, లేదా **పి. భాగ్యలక్ష్మికి 94907 46614, వాసిరెడ్డి నవీన్ 98493 10560**కి ఫోన్ చెయ్యండి.
8. నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. వివాదాలన్నింటినీ హైదరాబాదు న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

## సూచనలు

1. ఈ పోటీలు ప్రధానంగా పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడం కోసం కాబట్టి రచనలు సరళంగా, చదివించేవిగా ఉండాలి. పిల్లలు తేలికగా అర్థం చేసుకునేలా భాష సరళంగా ఉండాలి. ప్రబోధాత్మకంగా ఉండాల్సిన అవసరం లేదు.
2. రచనలు పిల్లల ఊహాశక్తిని, సృజనాత్మకతను పెంపొందించేవిగా ఉండాలి.
3. సందర్భంలో తప్పనిసరి అయితే మినహాయించి ఇంగ్లీషు పదాలను ఉపయోగించకుండా ఉంటే మంచిది.

రచనలు పంపించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాకా, సికింద్రాబాదు 500 017.**

| | | |
|---|---|---|
| **పి. భాగ్యలక్ష్మి** | **కన్నెగంటి చంద్ర** | **జంపాల చౌదరి** |
| మంచి పుస్తకం | తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్ | తానా అధ్యక్షులు |